606058801

Where there is Faith there is Devotion
Where there is Devotion there is Purity
Where there is Purity there is God
Where there is God there is Bliss.

మానవుడు ఆనందమును అనుభవించవలెనన్న నమ్మకము అత్యవసరము. నమ్మకమునకు కారణము వెతకటము కేవలము అజ్ఞానము. నమ్మకమే ప్రతిమానవుని జీవితము. నమ్మకము కలిగినవాడే మానవుడు. మా-న-వ అనగా నమ్మకము కలవాడని అర్థము. మానవ అనగా మరొక అర్థము కలదు. మానవుడు అప్పటికప్పుడు జగత్తులో క్రొత్తగా వచ్చినవాడు కాదని యీపదమే మానవుని పూర్ణత్వము, సనాతనత్వము గుర్తింపచేస్తుంది. మా అనగా కాదు. నవ అనగా క్రొత్త. మానవ అనగా క్రొత్తవాడు కాదు. ఇతడు ఎన్నో జన్మలనుంచి వస్తున్నాడు. అందువలన యితడు పాతవాడే. గాని క్రొత్తవాడు కాదు. మానవ పదమునందు మా అనగా అజ్ఞానము. న అనగా లేకుండా, వ అనగా వర్తించటము. అజ్ఞానము లేకుండా వర్తించినవాడే మానవుడు.

కారణమేమనగా మానవునియందు పవిత్రమైన పంచభూతాత్మకమైన తత్త్వము వున్నది. సైంటిఫిక్‌గా మనము విచారణ చేస్తే మానవునియందు హైడ్రోజను, ఆక్సిజను, నైట్రోజను కార్బన్ వున్నది. ఈ నాల్గింటి సమ్మిళితమే మానవుడు. ఈ నాల్గింటి చేరికయే ప్రేమతత్త్వము. అనాటి సైంటిస్టులు ప్రేమతత్త్వాన్ని విభజించి పదార్థతత్త్వాన్ని మాత్రమే ప్రకటిస్తున్నారు. Splitting of Love is Science and Spirit of Love is Spirituality. ప్రేమను విభజించటము చేతనే matter వారికి దొరుకుతున్నది. సైంటిస్టునకు ప్రేమ తెలియదు. సైంటిస్టుకు purity తెలియదు. వారికి discrimination విచారణాశక్తి మాత్రమే వున్నది.

నేడు సైన్సుకు, ఆధ్యాత్మికమునకు పూర్తి విరుద్ధమైన తత్త్వము నడుస్తున్నది. Matter, energy యేవిధముగా వున్నదని వారు యీనాడు పరిశీలన చేయుటం లేదు. Matter యొక్క తత్త్వమే energyగా మారుతుందని, energy యొక్క తత్త్వమే matterగా మారుతుందని వారి ప్రమాణము. కాని యీరెండు విభజించటానికి వీలులేదు ఇవి అవినాభావసంబంధము కలవి ఇవి అన్యోన్యాశ్రయములు. వీటిని వేరు చేయుటం వలనే doubts, confusion, depressions బయలుదేరుతున్నాయి. ఈనాడు సైంటిస్టులు నూతనమైనవి యేమి కనిపెట్టారు, వారు కనిపెట్టినవన్నీ పాతవే. ఉదాహరణకు గ్రావిటీ, ఈ గ్రావిటీ సృష్టి ఆదినుండి వుంటున్నది. ఇది వున్నదని Newton హెచ్చరిక చేశాడు. అతడు వున్నదానినే కనిపెట్టాడు. ఇతడు కనిపెట్టక పూర్వము కూడా గ్రావిటేషన్ ఫోర్సు వున్నది. Matter, energy అనునవి సృష్టి ఆదిలోనే ప్రారంభమైనవి. మనస్సు యొక్క తత్త్వాన్ని మార్చుకున్నప్పుడు శక్తిరూపములో బయలుదేరుతుంది. మనసునందు దివ్యత్వము

606058802

లోనికి మార్చినప్పుడు అది unhappyగా మారుతుంది. మనస్సును ప్రకృతి దృష్టితో చూచినప్పుడు యిది happyగా వస్తుంది. ఈ దుఃఖమునకు, ఈ ఆనందమునకు, ఈ happyకు, ఈ unhappyకి మనస్సే కారణము. ఈ రెండింటి తత్త్వాన్ని పురస్కరించుకొనే ఆధ్యాత్మికము 'మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః' అని చెప్పింది.

పవిత్రము అంటే ఏమిటి? ఈ పవిత్రతనే శక్తి అన్నారు. ఈ శక్తి అనగా ఏమిటి? మానవుని యందు కోరిక లేక పోవటమే పవిత్రము అన్నారు. ఎప్పుడు కోరికలు బయలుదేరుతాయో అప్పుడే దుఃఖమనే shadow కూడా వస్తుంది. దుఃఖము ఎప్పుడు ప్రవేశిస్తుందో అక్కడ పవిత్రమనేది శూన్యమవుతుంది. ఈ రెండింటికిని మనసే కారణము. దృష్టి, దృశ్యము వుంటున్నాయి. దృష్టి వుండటము చేతనే దృశ్యము చూడగలుగుతున్నాము. దృశ్యము వుండటము వలనే దృక్ చూడగలుగుతున్నది. కనుక దృష్టికి దృశ్యమునకు అవినాభావ సంబంధమున్నది. కానీ యీనాడు మనము దృశ్యమును వేరుగా, దృక్ ను వేరుగా చేయటం వలనే దుఃఖము ప్రారంభమవుతుంది. దృష్టి, దృశ్యము ఒక్కటై పోవాలి. దీనినే ఏకోహం బహుస్యాం ప్రజాయేయ అని వేదము చెప్పింది. కనుక ఏకత్వమే అనేకత్వముగా పరిణమించింది. అనేకత్వములోని ఏకత్వమును గుర్తించుకోండి.

Nations are many but earth is one
Beings are many but breath is one
Stars are many but sky is one

ఈ విధముగా చూచినప్పుడు వున్నది ఒక్కదానిలోనే అనేకత్వాన్ని మనము చూస్తున్నాం.

ఇక్కడ సజాతీయ, విజాతీయ, స్వగత భేదములని మూడు వుంటున్నాయి. సజాతీయమనగా ఏమిటి? మన రూపములు, మన నామములు ప్రత్యేకముగా వుండినప్పటికి మనమంతా మానవ జాతే. ఇది సజాతీయము. ఈ దేహాన్ని పురస్కరించుకొని నీవు, నేను మీరు అందరూ మానవులే. జాతి, మత, వయస్సు నామములను తలంచక అన్నింటి ఏకత్వమును విచారిస్తే మానవత్వము ఏకత్వమని తెలుస్తుంది. ఇది సజాతీయము. అమెరికా వాడుగానీ, చైనావాడుగానీ, ఏదేశమువాడుగానీ మానవుడే. ఇది సజాతీయము. విజాతీయ మనగా సంబంధము లేక పోవటం. నాకు చెట్టుకు సంబంధము లేదు. చెట్టు నా జాతి అని చెప్పటానికి లేదు. వృక్ష జాతికి, మానవ జాతికి భేదమున్నది. ఇది విజాతీయము. ఇక స్వగత భేదము. మానవుని యందు తల, కాళ్లు, చేతులు, కడుపు అనేక అంగములుంటున్నాయి. ఈ అంగములుండినప్పటికీ, వాటికవి వేరుగా వుంటున్నవి. ఈ దేహమంతా ఒకే రక్తము ప్రసరిస్తున్నది. blood ఒక్కటే. heart ఒక్కటే. ఒక్కొక్క part ఒక్కొక్క function చేస్తున్నాయి. కన్నులు చూడగలుగుతున్నాయిగాని, అవి వినటానికి ప్రయత్నించవు. చెవులు వింటాయిగానీ అవి చూడలేవు. దేహము ఒక్కటే అయినప్పటికి దేహములోని అంగములు వేరు వేరు పనులు చేస్తున్నాయి. ఇదే స్వగత భేదము.

6060588803

ఈనాడు సైంటిస్టులు చాలా కనుక్కొంటున్నారు. కానీ మానవత్వమందున్న దివ్యశక్తిని వారు తెలుసుకొనలేకపోతున్నారు. చిన్న ఉదాహరణ. భూమి ఒక్కటే. నిమ్మ విత్తనము నాటినప్పుడు, నిమ్మ చెట్టు నుండి వచ్చిన ఫలములు పుల్లగా వుంటాయి. మామిడి విత్తనము నాటినప్పుడు ఆ మామిడి చెట్టు ఫలములు తీయగా వుంటాయి. వేప విత్తనము నాటినప్పుడు వేప పండ్లు చేదుగా వుంటాయని తెలుసుకుంటాము. భూమి ఒక్కటే అయినప్పటికీ యీ విత్తనములందు ఒకే సారము లేదు. అదే విధముగా మానవునందు హైడ్రోజను, నైట్రోజను, ఆక్సిజన్, కార్బన్ వుండినప్పటికీ, మానవుల తెలివి తేటలు ప్రత్యేకముగా పోతున్నాయి. దీనికి కారణమేమిటి ఇది సైన్సు చెప్పదు. దైవశక్తి యిట్టిది అట్టిది అని ఎవ్వరూ చెప్పలేరు. విజ్ఞానమునకు, ఆధ్యాత్మికమునకు భేదమేమంటే బాహ్యమైన జగత్తును science పరిశీలన చేస్తుంది. అంతర సంబంధమైన దివ్యతత్వాన్ని ఆధ్యాత్మికము పరిశీలన చేస్తుంది. బహిర్ దృష్టి కలిగినవాడు scientist. అంతర్దృష్టి కలిగినవాడు scientist కాదు saint. scientist కు saint కు యింతో difference వున్నది.

ఎక్కడనుండి ప్రారంభమై అక్కడే అంత్యమయ్యే దానిని పూర్ణమన్నారు.

పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే.

పూర్ణముగా circle గా వుండినటువంటిది ఆధ్యాత్మికము. ఆది, అంత్యము ఒక్కటే. ఆది అంత్యములకు భేదము లేదు. పూర్ణమును మధ్యలో cut చేస్తే semicircle అవుతుంది. ఇది యిది యింగ్లీషు అక్షరము C అవుతుంది. C అంటే science. ఇది ఒకదగ్గర ప్రారంభమవుతుంది. వేరొకదగ్గర అంత్యమవుతుంది. ఆది అంత్యముల మధ్య అగమ్యాగోచరమైన అగాధమున్నది. ఇది అగమ్యము, అగోచరము. Matter, spirit రెండూ semi circles matter ను మాత్రమే పరిశీలన చేస్తున్నారుగాని spirit ను పరిశీలన చేయటం లేదు. కనుక యీ రెండింటి తత్వమునే ప్రకృతి పరమాత్మ అన్నారు. సృష్టిని పరిశీలన చేసేవాడు సైంటిస్టు. సృష్టికర్తను పరిశీలన చేసేవాడు saint. scientist సృష్టిని మాత్రమే పరిశీలన చేస్తున్నాడు కానీ సృష్టికర్తను పరిశీలిస్తే సృష్టి అంతా బాగా అర్థమవుతుంది. దానికే త్యాగరాజు చెప్పాడు 'రామా! నీ అనుగ్రహమొక్కటుంటే చాలు. సర్వగ్రహములు నా హస్తగతము' అని. సృష్టికర్తను అర్థము చేసుకుంటే సృష్టి అంతా మనకు అర్థమైపోతుంది. సృష్టి మన senses కు లోపలనే వుంటున్నది. మన senses కు లోపల వున్న దానిని గురించి మనము ప్రత్యేకముగా ప్రయత్నము చేయనవసరము లేదు. మనము కంటితో చూస్తూ, చెవులతో వింటూ, మనస్సుతో అనుభవిస్తూ, హృదయముతో విచారము చేస్తున్నాము. చేతులతో చేయటం మనస్సె, నోటితో మాట్లాడటం సెన్సెస్సె. Talking, walking, reading అంతా సెన్సెస్సె. senses కు అతీతమైన దానిని అది అది అంటున్నాము లేకపోతే యిది యిది అంటున్నాము. పూర్ణమదః, పూర్ణమిదం అంటున్నాము. దీనిలో That and This

606058804

difference వుంటున్నది. That అని ఎప్పుడు వుపయోగపెడుతున్నాము. మనకు దూరముగా వున్న దానిని That అంటున్నాము. దగ్గరగా వుంటే This అంటున్నాము. అయితే దేనికి దగ్గర దేనికి దూరము, Below the senses వున్నదానిని This అంటున్నాము. senses కు అతీతమైనదానిని That అంటున్నాము. Beyond the senses గా వున్న దానిని భౌతిక మన్నారు. Below the senses లో వున్నది body దేహము. Beyond the senses గా వున్నది హృదయము. నిత్యమైన హృదయాన్ని అనిత్యమైన దేహములో భద్రము చేస్తున్నాము. దేహమనెడి యినుపపెట్టె యందు విలువైన నగలు వుంచుకున్నాము. ఇనుపపెట్టెలోనే నగలను పెడతాము గాని బంగారుపెట్టెలో నగలుపెట్టము. కానీ Iron safe కు no value కాని దానిలో పెట్టిన వస్తువులకు విలువ వున్నది. విలువైన నగలు విలువైన బంగారుపెట్టెలో పెడితే భద్రత లేదు

విలువ లేని యినుప పెట్టె యీ దేహంబు
పెట్టె లోన నగలు పెట్టినట్లు.

మనదేహములో సద్గుణములనే విలువైన వస్తువులున్నాయి. అట్టి మనస్తత్వాన్ని మనము అర్థము చేసుకోవాలంటే

Bend the body
Mend the senses
End the mind.

యిది నిజమైన process.

మనము మనస్సు యొక్క తత్వాన్ని చక్కగా గుర్తించాలి. ఇది ఎప్పుడు తెలుస్తుందంటే నీవు దేహతత్వములో అహంకారముగా వుండకూడదు. పని చేయి. Bend the body. Do your duty sincerely రెండవది. Mend the senses మన senses ఏవిధముగా వున్నాయని విచారణ చేయి. ఈ senses ను correct చేసుకోవాలి. తరువాత end the mind మనస్సు యొక్క తత్వము అంత్యము కావాలి. దీనికి అంత్యము యెటులగా వుంటుంది. దీనిని తిప్పుటమే దాని అంత్యమము. దీనికి చిన్న ఉదాహరణ. ఒకద్వారమునకు మనము Lock వేశాము. మనము Lock ను తెరవాలంటె యేమి చేయాలి? ఆ Lock లో మనము Key పెట్టాలి. దానిని right వైపుకు turn చేస్తే open అవుతుంది. left side turn చేస్తే lock అవుతుంది. కనుక బంధనకు విమోచనకు ఒక్కటే మూలము. నీ హృదయమనేది lock. మనస్సు Key. దానిని God side turn చేస్తే detachment. world side turn చేస్తే attachment. తెరవటానికి, మూయటానికి ఒకే Key ని వుపయోగిస్తున్నాము. ఈ Key నే mind. ఈ మైండ్ ను ప్రకృతివైపు turn చేస్తే నీకు అంతా బంధన యేర్పడుతుంది. నీ mind ను Divinity పైన turn చేస్తే నీకు అంతా ఆనందము కలుగుతుంది. మనస్సును దైవమువైపు మరల్చటమే మనస్సు మార్చటం. అదే work, worship, wisdom. ప్రతి కార్యము భగవత్ ప్రీత్యర్థముగా చేయి. అది నీకు ఆనందాన్ని అందిస్తుంది. సైన్సు భౌతికమైన అనుకూల

606058805

ములను అందిస్తుంది. అది తాత్కాలికము. ఈ తాత్కాలిక సుఖములకై మనము ఎందుకింత అవస్థలు పడాలి. ముగ్గురు ప్రయాణీకులు బెంగుళూరు బయలుదేరారు. ఒకడు 1st class ticket తీసుకున్నాడు. ఇంకొకడు 2nd class తీసుకున్నాడు. మూడవ వాడు 3rd class ticket తీసుకున్నాడు. 3rd class ticket తీసుకున్నవాడు బెంగుళూరు వెళ్ళేవరకు కొంచెము శ్రమ పడతాడు. II class తీసుకున్న వాడు ఇంతకంటె కొంచెము తక్కువ శ్రమ పడతాడు కాని I st class తీసుకున్న వాడు మంచి అనుకూలములతో చక్కగా నిద్రపోతాడు కానీ ముగ్గురూ ఒకే station లో దిగుతారు. అదే విధముగనే ఈ సైంటిస్టులు భౌతికమైన అనుకూలములను ఏర్పరుస్తున్నారు. కానీ యీ తాత్కాలిక సుఖములు తాత్కాలికమైన ఆనందమును అందిస్తున్నది. మనము తాత్కాలిక సుఖములను అనుభవిస్తున్నామేగాని శాంతికి దూరమై పోతున్నాము. తాత్కాలికమైన అనుకూలములు ఎంత సుఖాన్ని అందిస్తున్నాయో అంత కష్టాన్ని కూడా అందిస్తున్నాయి. మనము యేమి చేస్తున్నాం. ఎక్కడికు వెడుతున్నాం. Nuclear bombs hydrogen bombs, atom bombs చేస్తున్నాం

ఈ చంద్రుడు దేహమునకు చల్లదనాన్ని అందిస్తున్నాడు గాని మెదడుకు చల్లదనాన్ని అందించటం లేదు. రోజంతా మెదడు వేడెక్కివుంటుంది. ఎప్పుడు ఆక్సిజన్ fail అవుతుందో, ఎప్పుడు hydrogen fail అవుతుందో యేమోనని భయంగా వుంటుంది. Air conditioned room లో కూర్చున్నాం. Body చల్లబడుతుంది. శాంతి లేని వాని మెదడు వేడెక్కుతుంది. మనస్సు శాంతిగా వుండినప్పుడు అడవిలో వున్నా picnic అని ఆనందిస్తాడు. కనుక యీనాడు science మనకు మానసిక శాంతినుండి దూరంగా తీసుకుని పోవుచున్నది. కృత్రిమమైన జీవితాన్ని యీనాటి scientist గడుపుతున్నాడు. నిరంతరము చింతనే, చింతనే. ఈ mind కు rest అనేది లేదు.

ఈనాటి మానవుల రోగాలకు మానసిక విశ్రాంతి లేకపోవటమే మూలకారణము. దీనివల్ల రోగాలు అధికమై పోతున్నాయి. ఎప్పుడు చూచినా thinking thinking. దాని వలన mind భ్రమిస్తున్నది. జడమైన శరీరానికే rest ఇస్తున్నాము. కానీ మెదడుకు rest ఇవ్వనక్కరలేదా. ఎక్కువ తెలివితేటలున్న వాని మైండ్ devil's workshop. అన్నారు ఈ devil's work shop కు యేమి శాంతి వుంటుంది. వ్యక్తిగత శాంతి, సామాజిక శాంతి దేశ శాంతి మనకు ఒక ఆధ్యాత్మిక మార్గములో తప్ప అన్యమార్గములో రాదు. ఈ తత్వాన్ని మనము చక్కగా గుర్తించుకొని భౌతిక సుఖాల కోసం పోరాడకుండా, మానసిక శాంతికై మనము పాటుపడాలి. భౌతిక సుఖాలు కొంతవరకు వుండవలసినదే గాని అవి natural సుఖాలుగా వుండాలి.

606058806

ఈ natural సుఖములోనే సరైన ఆనందము మనకు లభిస్తుంది.

కొంతమంది నిద్ర రాకపోటం వలన pills వేసుకుంటారు. కానీ దానివలన సరియైన నిద్ర వస్తుందా? natural sleep వలన సరైన విశ్రాంతి వస్తుంది. మందులవలన వచ్చిన నిద్ర సరియైన నిద్రకాదు. మనము natural జీవితాన్ని గడపాలి. అది ఆధ్యాత్మిక మార్గములో తప్ప అన్యమార్గములో మనకురాదు. రామకృష్ణపరమహంస వివేకానందుని touch చేసిన వెంటనే వివేకానందుడు సమాధిలోనికి పోయాడని చెప్పారు. సమాధి అంటె అర్థమేమిటి? కేవలము తన్మయము పొందటము, దేహాన్ని మరవటం సమాధి కాదు. ఇది ఒక emotion లేక excitement లేక fit కావచ్చును లేదా మత్తు కావచ్చును. ఇది సమాధి కాదు. సమ-ధీ Equal mind సమాధి. Heat and cold, darkness and light, pain and pleasure equal గా తీసుకోటం సమాధి. good and bad ను equal గా తీసుకోటం సమాధి. ఇవన్నీ కాలమార్పుల వలన జరిగేవే. వీటిని control చేయటం సమాధి. Good and bad మనకు మనము నిర్ణయించుకుంటాము, పేదవాడు ధనికుడని మనకు మనము నిర్ణయించుకుంటున్నాము. ఇవన్నీ మన నిర్ణయాలు. ఇవన్నీ మన దృష్టి లక్షణాలు. ఇవి మన భావాల మార్పులు. ఇవి మన బోధముల తలంపులు. ఇవి మనము సృష్టించుకున్నవి. దైవసృష్టిలో అంతా ఒక్కటే భేదాలు లేవు. దైవదృష్టిలో చెడ్డ అనేది వున్నదా? మనదృష్టి చేతను, మన దేహ వాంఛ చేతను మంచి చెడ్డలుగా మార్చుకుంటున్నాము. ఈ నాడు మనము evening న fresh apple, fresh banana, fresh curd తిన్నాము. మంచి ఫలములు భుజించాము. రేపు తెల్లవారి అది మలమై పోయింది. మలమునకు ఫలమునకు time difference వలన good bad అయింది. Good bad అయ్యేది nature యొక్క తత్వము. మనము ఫలము తిన్నాము. ఆ ఫలము ఫలముగానే బయటకు వస్తే మనకు సారమే లేదు. పండు పండుగానే పోతే మనకు శక్తి ఎక్కడ నుండి వస్తుంది. ఆ ఫలము మన దేహములోకి పోయి దాని సారము సర్వాంగములకు supply చేసి అది పిప్పిగాపోతుంది. ఇది bad కాదు. ఇది సహజము. ఇది good. సారాన్ని అందించింది కనుక అది good. కనుక అన్నీ good. ఏదీ bad లేదు. జగత్తును అనుసరించి కొన్ని శాసనాలు వున్నాయి. ఈ శాసనాలకు విరుద్ధముగా వర్తించినప్పుడు bad అంటున్నాము. శాసనములు అనుసరించినప్పుడు good అంటున్నాము. good and bad అనునవి మన దేహ భ్రాంతులు. అవి దైవసృష్టిలో లేవు. దైవము సర్వమునూ పవిత్రమైన భావముతోనే సృష్టిస్తూ వుంటాడు. జీవుల క్షేమాన్నే తన లక్ష్యములో వుంచుకుంటాడు. అంతా వుపకారమే తప్ప అపకారమేమీ చేయడు.

భగవంతుడు ఎప్పుడూ శాంతి పిపాసి. మనము శాంతి శాంతి శాంతిః అని మూడు పర్యాయములు చెప్తాము. ఒక్కతూరి చెప్పవచ్చు. రెండు తూర్లు చెప్పవచ్చు. నాలుగు తూర్లు చెప్పవచ్చు. పది తూర్లు చెప్పవచ్చు. కాని మూడు తూర్లు మాత్రమే ఎందుకు చెప్తాము. ఆదిభౌతికశాంతి, ఆదిదైవికశాంతి, ఆధ్యాత్మికశాంతి. ఈ మూడూ మనకు కావాలి

606058807

కావలికనుక శాంతి అని మూడు పర్యాయములు చెప్పుతాము. దేహ సంబంధమైన శాంతి ఆదిభౌతిక శాంతి. మానసిక సంబంధమైన విషయములలో శాంతి ఆధ్యాత్మిక శాంతి. హృదయ సంబంధమైన విషయములలో శాంతి ఆదిదైవిక శాంతి. మానవుని మూడు విధములైన దుఃఖములు పీడిస్తున్నాయి. ఆదిభౌతికమనగా శరీర రోగములు. ఈ రోగములు లేకుండా చేయి. మృగముల చేతను, క్రిముల చేతను, దొంగల చేతను, పాములు త్రేళ్ళు చేతను కలిగే దుఃఖములనుండి పరిహారం చేయి. ఆదిదైవికమనగా అతివృష్టి వలన అనావృష్టి వలన, పిడుగులు వచ్చినవలన దైవికమైన బాధల నుండి పరిహారము కలిగించుట శాంతి.

మన చదువులు మన ప్రవర్తనలపైన ఆధారపడాలి. మన ప్రవర్తనలు పరిశుభ్రము చేయాలి. పది మందికి సహాయమైన రీతిగా, ఆదర్శమైన రీతిగా సరైన నడతను మనము జీవితములో నేర్చుకోవాలి. ఇదే నిజమైన విద్య. 'అధ్యాత్మ విద్య విద్యానాం' అన్నారు. అని సబ్జెక్ట్స్ అన్ని శాస్త్రములు, అన్ని భాషలు చిన్న చిన్న నదుల వంటివి. కాని ఆధ్యాత్మ విద్య సాగరము వంటిది. ఆధ్యాత్మ విద్య చాలా అవసరము. ఆస్తికుడు దైవము వున్నాడంటాడు. నాస్తికుడు దేవుడు లేడంటాడు. నా దృష్టిలో పల ఆస్తికుడు నాస్తికుడు ఇద్దరూ ఒక్కటే. ఎట్లనగా నాస్తికుడు మొగ్గ వంటి వాడు. ఆస్తికుడు విచ్చిన పుష్పం వంటి వాడు. ఇతడు విచ్చిన పుష్ప కాబట్టి దాని సువాసన అనుభవిస్తున్నాడు. నాస్తికుడు వికసించలేదు కనుక సువాసనను అనుభవించలేక పోతున్నాడు. ఆ మొగ్గ కూడా ఒక రోజు వికసిస్తుంది. రెండూ పుష్పములే. వికసించిన పుష్ప పరిమళము ఇచ్చినట్లుగా, వికసించని పుష్ప పరిమళము ఇవ్వదు. మనము యీ రెండింటి భేదము పాటించరాదు.

ఆనాటి నాస్తికుడే రేపటి ఆస్తికుడు. ఆంధ్రప్రదేశ్ లో సుందరయ్య అనే కమ్యూనిష్టు లీడరు వుండేవాడు. అతను పుట్టపర్తి వచ్చాడు. నేను communist అన్నాడు. నేను come you next అన్నాను. నేను చెప్పిన దానిని బాగా అర్థము చేసుకున్నాడు. ఐదు సంవత్సరముల తరువాత election లో ఓడిపోయాడు. తరువాత అనంతపురము womens college లో కలిశాడు. పార్టీ పేరుతో వ్యక్తిస్థాయికై నేను యీ పేర్లన్నీ పెట్టుకున్నానండి. మీరు చేసే పనులు ఏ గవర్నమెంటుగాని, ఏ వ్యక్తిగాని, ఒక individual చేసేది కాదు. ఇన్ని పవర్సు వుండి, మినిష్టర్లుగా వుండి యే మంచిపనులు చేయలేక పోతున్నాం. ప్రజల డబ్బును ప్రజలకందించటానికి వెనుకంజ వేస్తున్నాం. మీరు ఒక్క వ్యక్తి మీరు ఇంత జరుపుతున్నారు. ఇది ఆశ్చర్యకరము. ఇదే biggest miracle అన్నాడు. 'ఆనాడు నేను చెప్పింది దానికోసమే come you next అని చెప్పాను నీకు ఇప్పుడు అర్థమైందా.' అన్నాను.

కనుక మానవుడు యిలా ఒక స్థాయిలో ప్రారంభిస్తాడు. క్రమక్రమేణా పరివర్తన జరుగుతుంది. మానవత్వము ఎప్పుడూ ఒకే స్థితిలో వుండేది కాదు. మార్పులు కలుగుతూ వుంటాయి. నేటి పరిస్థితులబట్టి మనము జంకరాదు. ఈ పరిస్థితులలో మున్ముందు

606058808

చాలా మార్పులు కలుగుతూవుంటాయి. అన్నింటికి విశ్వాసము ముఖ్యము

సచ్చిదానందము కోయంబత్తూరు సాయీ సమితి కో-ఆర్డినేటర్. విశ్వాసము వల్లనే యింత విజయాన్ని సాధించాడు. దీనికంతా కారణం విశ్వాసమే. ఈ విశ్వాసమునకు యేమి కారణమని మనము చూడనక్కరలేదు. విశ్వాసము beyond reason. ఎట్లననగా నీవు తల్లిని ప్రేమిస్తున్నావు. నీవు దేని వల్ల ప్రేమిస్తున్నావు. ఆమె తల్లి అన్న విశ్వాసము వలనే ప్రేమిస్తున్నావు. ఆమె నా తల్లి అన్న నమ్మకమే లేక పోతే నీవు ప్రేమించలేవు. He is my God అనే నమ్మకమున్నప్పుడే ప్రేమ కలుగుతుంది. ఈ ప్రేమ ఎట్లు పెరుగుతుంది అని కొంతమంది ప్రశ్నిస్తారు. ఈ ప్రేమ పెంచటానికి ప్రయత్నము చేయునవసరము లేదు. ప్రేమిస్తూ ప్రేమిస్తూ పోతుంటే ప్రేమ పెరిగిపోతుంది. Plus + Plus = Plus అయిపోతుంది. మనము మొక్కను నాటాము ఎట్లా పెరుగుతుందని మనము దానిని దినము సాగదీస్తుంటే అది చచ్చిపోతుంది. కాని దానికి పోయవలసిన నీరు, వేయవలసిన ఎరువు వేస్తుంటే అదే పెరిగి పోతుంది. నీ నమ్మకము, నీ శ్రద్ధ, నీ భక్తి వీటిని వేస్తుంటే అదే పెరిగి పోతుంది. శ్రద్ధే జ్ఞానముగా మారిపోతుంది. అందువల్లనే శ్రద్ధావాన్ లభతే జ్ఞానం అన్నారు. ఈ నాడు మీరు ఎం.బి.ఏ స్థితికి వచ్చారంటే మీ శ్రద్ధే దానికి మూలకారణము. శ్రద్ధ లేక మీరు యింత అభివృద్ధికి రాలేరు. అందుకే ప్రతిదానికి కూడా శ్రద్ధ శ్రద్ధ శ్రద్ధ.

ఒక్కొక్కరు ఒకే పదార్థాన్ని చూచి తృప్తిపడుతుంటారు. మరికొందరు అసంతృప్తిపడుతుంటారు. ఈ టంబ్లరులో half water వున్నది. తృప్తి కల్గినవాడు యీ tumbler half full గా వున్నదంటాడు. తృప్తి లేనివాడు యిది half empty అని నిరాశపడతాడు. ఒకడు గులాబి పుష్పాన్ని చూచి చాలా ఆనందిస్తాడు. మరొకడు దాని క్రిందనున్న thorn చూచి భయపడతాడు. కనుకనే సుఖము, దుఃఖము అనేవి ప్రత్యేకముగా లేవు. మన భావములందే వుంటాయి. చూడండి Love is a flower lust is a thorn There is no rose without a thorn. So cut the flower but do not touch the thorn. నీవు చేయవలసినదంతే. మనము కావలసిన దానిని తీసుకుందాము, అక్కరలేనిదానిని వదలిపెడదాము. అవసరము లేనిదానితో నీవు వాదోపవాదము ఎందుకు పెట్టుకోటం. అవసరమైనది తీసుకో, అవసరము కానిది వదలిపెట్టు. ఇటువంటి భావాలతో యువకులు దేశములో ప్రవేశించారంటే ఎంతైనా దేశం బాగుపడుతుంది. పవిత్రమైన భారత దేశములో దివ్యమైన సారమున్నది.

మొన్న కోయంబత్తూరు ప్రెసిడెంటు చెప్పాడు యుక్తి చాలా అవసరమన్నాడు. దీనికొక ఉదాహరణము. ఒక ధనవంతుడు వుండేవాడు. అతన్ని పరీక్ష చేసే నిమిత్తమై శ్రీలక్ష్మి దరిద్రలక్ష్మి యిద్దరూ వచ్చారు. మా యిద్దరిలోపల ఎవరు అందముగా వున్నారు అని నిర్ణయించమన్నారు. అతను ఆలోచించాడు. శ్రీలక్ష్మి అందంగా వున్నదంటే దరిద్రదేవత వచ్చి పీడిస్తుందో యేమిటో! దరిద్రలక్ష్మి బాగుందంటే శ్రీలక్ష్మి వెళ్ళిపోతుందో యేమో ఏమి చేసేది అని

606058809

ఆలోచిస్తే అప్పుడతనికి ఒక యుక్తి వచ్చింది. 'మీరు అటూ యిటూ నడవండమ్మా మీలో ఎవరు అందముగా వుంటారో చెప్తూ అన్నాడు. వారట్లే చేశారు. 'ఒకరు రండి ఒకరు పొండి' అన్నాడు. అప్పుడు చెప్పాడు 'అమ్మా! లక్ష్మీదేవి నీవు వస్తున్నప్పుడు చాలా అందంగా వుంటావు. అమ్మా దరిద్రలక్ష్మీ నీవు పోతున్నప్పుడు చాలా అందంగా వుంటావన్నాడు. ఆ విధముగా యుక్తితో యిద్దరిని తృప్తిపరిచాడు. ఈ విధముగా యుక్తితో శక్తిని సంపాదించాలి. అందువలననే 'నొప్పించక, తానొవ్వక తప్పించుకు తిరుగువాడు ధన్యుడు' అన్నారు. ఆ యుక్తి యోగముగా మారిపోతుంది. ఆ యుక్తి వలన నీకుగాని, యితరులకు గాని బాధలు కలుగకూడదు.